శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వ విద్యాలయము
పశు పరిశోధనా స్థానం

లాంఫారం,
గుంటూరు – 522034, ఆంధ్ర ప్రదేశ్.
ఫోన్: +91-863-2524085
7995008933

Lr. No: D/ 21 /2020 తేది: 22 - 09 - 2020

**బహిరంగ వేలం ప్రకటన**

పశుపరిశోధనా స్థానం , లాంఫారం, గుంటూరు వారి కార్యాలయమునందు సుమారు **111** ఒంగోలు జాతి పశువులను/ ఆవులను క్రింది షరతులతో అమ్ముటకు తేదీ: **06.10.2020** ఉదయం **9** గం. లకు పశుపరిశోధనా స్థానం , లాంఫారం, గుంటూరు కార్యాలయమునందు బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు వేలంపాటలో పాల్గొనవచ్చును.

**షరతులు:**

1. వేలంలో పాల్గొనదల్చిన వారు వారి యొక్క ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం నకలుతో పాటు రూ. 2000.00 (అక్షరముల రెండు వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు పైకము కార్యాలయములో 06.10.2020, ఉదయం **8** గం. లకు చెల్లించి పేరు నమోదు చేసుకొనవలెను
2. వేలంలో నెగ్గినవారు వెంటనే 1/4వ వంతు సొమ్మును చెల్లించవలెను మరియు పూర్తి సొమ్మును పాట పూర్తి అయిన తరువాత చెల్లించి పశువులను తోలుకుని పోవలెను.
3. వేలంలో నెగ్గినవారు వెంటనే 1/4వ వంతు ఖరీదు చెల్లించకపోయినా , ఆ సొమ్ము చెల్లించి తక్కిన సొమ్ము చెల్లించక పోయినా ధరావత్తు కోల్పోవుదురు.
4. సొమ్ము చెల్లించినవారు పశువులను వారి సొంత భాద్యత పై పాట ముగిసిన 48 గంటల లో ఫారం నుండి తోలుకుని వెళ్లవలెను.
5. వేలం నెగ్గినవారు 08.10.2020 సాయంత్రం 4.00 గం. లోపు పశువులను తోలుకుని వెళ్లవలెను. లేనిచో వారు ధరావత్తుగా చెల్లించిన సొమ్ము ఫారంనకు జమ చేయబడి వారు పశువులను తీసుకుని వెళ్ళు హక్కు కోల్పోవుదురు.
6. పశువులను 48 గంటలలోగా తోలుకుని పోని యడల పాట నెగ్గిన వారు మేపు ఖర్చుల నిమ్మితం ప్రతి దినము పశువులకు రూ. 100.00 చొప్పున చెల్లించి సొంత భాద్యత పై తోలుకుని పోవలెను. పాట ముగిసిన సమయం నుండి పశువులను తోలుకుని వెళ్లువరకు పశువు యొక్క పూర్తి భాద్యత పాట నెగ్గిన వారిది. దీనికి ఫారం అధికారులు ఎటువంటి భాద్యత వహించరు.
7. పాటదారులు ఫారంలోని భవనాలు, పంటలు, పశువులకు ఏ ఇతర ఆస్తిపాస్తులకు నష్టం కలుగచేయరాదు. ఒకవేళ తెలిసిగాని, తెలియకగాని నష్టం కలిగించినచో దాని పూర్తి విలువ పాతదారుని వద్ద నుండి వాసులు చేయు అధికారం కార్యాలయమువారికి కలదు.
8. వేలం నిభందనలలో పశువుల సంఖ్యలో మార్పులు చేర్పులు చేయుటకు వేలము కమిటీకి హక్కులు కలవు.
9. వేలములో పాల్గొనదలచినవారు వేలము వేయు పశువులను ఫారం పనిచేయు వేళ్ళలో తేదీ 04.10.2020 నుండి చూసుకొనవచ్చు.
10. వేలములో పాల్గొనదలచినవారు మాస్కు మరియు సామాజిక దూరము తప్పకుండా పాటించవలెను.

**ఆఫీసర్ ఇన్ ఛార్జ్**
పశు పరిశోధన స్థానం, లాం ఫారం, గుంటూరు.

**నకలు-కు:**

1. పంచాయతీ కార్యాలయము - లాం, తాడికొండ, గోరంట్ల.
2. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆచార్య యన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము), లాం, గుంటూరు.
3. ఉద్యాన పరిశోధన స్థానం (డా|| వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము), లాం, గుంటూరు
4. కృషి విజ్ఞాన కేంద్రం, లాం, గుంటూరు
5. మండల రెవిన్యూ ఆఫీస్, తాడికొండ
6. మండల అభివృద్ధి కార్యాలయము, తాడికొండ
7. తపాలా కార్యాలయము, గోరంట్ల
8. వేలం కమిటీ సభ్యులకు

# శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయము
## పశు పరిశోధనా స్థానం, లాంఫారమ్, గుంటూరు - 522034

### పశువుల వేలము

నెం: డి/21/2020 తేది: 21.09.2020

ది:06.10.2020 మంగళవారము ఉదయం గం.09-00లకు లాం ఫారం ఆవరణలో ఒంగోలు జాతి కోడెదూడలు, పెయ్యలు, ఆవులు మరియు అంబోతులు మొత్తము సుమారు 111 పశువులు బహిరంగ వేలము ద్వారా అమ్మబడును. యూనివర్సిటీ వారి నిబంధనల ప్రకారము వేలంలో పాల్గొనదల్చిన వారు తమ ఆధార్ కార్డును మరియు పట్టాదారు పాసుపుస్తక ప్రతిని విధిగా సమర్పించవలెను. వివరములకు పశు పరిశోధనా స్థానం, లాం ఫారమ్, గుంటూరు వారి కార్యాలయమునకు సంప్రదించగలరు.

సం/- (డా.యం.ముత్తారావు)

ఫోన్: 0863-2524085 79950 08933 ఆఫీసర్ ఇన్-ఛార్జి